


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




సంపుటి - 2 సంచిక -36 ఆదివారం 6 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

### మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన దిసనాయక



2లో

## దుష్ప్రచారంపై విచారించండి

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డి సమీక్ష

**ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్**

**విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశనం**

**ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు**





**హైదరాబాద్,** ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికివేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మిగతాది 2లో...

## అందరి వాదనలు విని ఆలోచిస్తాం

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించిన కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం రాజకీయ దుమారం రేపుతున్న నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పందించారు. పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి వ్యవహారంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ కమిటీతో అన్ని అంశాలపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. అందరి వాదనలను పరగణనలోకి తీసుకుంటామని, ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ఎవరికీ నష్టం వాటిల్లకుండా వివాదాన్ని పరిష్కరించాలనేది తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల లేఖలపై సమాచారం సేకరిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల ఆరోపణల్లోని వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

## జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

**: నిర్మలా సీతారామన్**

**వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ**

**జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి**

**జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. మిగతాది 2లో...

## ఆయుధాలు వీడండి

### : మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

**బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా**

**2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా**

**ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి**



2లో.



## ట్రంప్ నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు

**: శ్రీధర్ బాబు**

పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారన్న మంత్రి

పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి

2లో.

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను త్వరగా పూర్తి చేయాలి



**నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**

**ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది డిసెంబర్ లోపు పూర్తి చేయాలన్న మంత్రి**

**డిసెంబర్ నాటికి 50 టీఎంసీలు నిల్వ చేస్తామని వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):** పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశను ఈ సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య ఉన్న రెండో ప్యాకేజీ పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జలాశయాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేసి 50 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని ఆయన పేర్కొన్నారు. సబ్ స్టేషన్ల పనుల నిమిత్తం ట్రాన్స్‌కోకు రూ. 262 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జులై నెలలో పంపుల డ్రై రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంపై హెచ్‌సీయూ మచ్చ



హెచ్‌సీయూ వ్యవహారంలో ప్రభుత్వం తీరు సరైనది కాదన్న కేసీఆర్

హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలన్న మాజీ సీఎం

హెచ్‌సీయూ అంశం ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చారని ఆగ్రహం

రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్

గజ్వేల్,ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు.

మిగతాది 2లో..

## కేంద్రం డబ్బులు ఇస్తోంటే, మోదీ ఫ్లెక్సీలను చించేస్తున్నారు

**: బండి సంజయ్**

బియ్యానికి మోదీ ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్న బండి సంజయ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్పినా అవి మోదీ బియ్యమేనని వ్యాఖ్య

రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకుంటే అభ్యంతరం లేదన్న బండి సంజయ్



2లో.

# దుష్ప్రచారంపై విచారించండి

(మొదటి పేజీ తరువాయి)
ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి

చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

# రాష్ట్రంపై హెచ్‌సీయూ మచ్చ

(మొదటి పేజీ తరువాయి)
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గ్రిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు.

యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యం

### జపాన్‌లో వారం రోజుల పర్యటన

### 15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

హైదరాబాద్‌ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

## ట్రంప్ నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు : శ్రీధర్ బాబు



హైదరాబాద/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలు చేస్తుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా-లాటిన్ అమెరికా, కరేబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకొని ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇందులో మూడు కొరియా కంపెనీలు ఉన్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

### మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన డిసనాయక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

(మొదటి పేజీ తరువాయి)
పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.
2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

## ఆయుధాలు వీడండి : మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

రాయ్‌పూర్‌ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెంటట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

## 86మంది మావోల లొంగుబాటు



కొత్తగూడెం ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):: కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు వచ్చిన అంద రికీ పోలీసుల తరపున శు భాకాంక్షలు తెలుపుతున్నామని, ప్రజల్లోకి వస్తే తమ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామ ని మల్టీజోన్ 1 ఐజిపి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రాపురం లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% తెలంగాణ పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీసులు, 181 బెటాలియన్, 141 బెటాలియన్, సిఆర్‌పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యం గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితంగడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న 86 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారని చెప్పారు. వీరిలో ఏరియా కమిటీ మెంబర్లు 4, పార్టీ కమిటీ మెంబర్ ఓఎస్ ఆర్‌పిసి 8, ఆర్‌పిసి మిలీషియా 27, ఆర్‌పిసి డికెఎఎంఎస్ 20, ఆర్‌పిసి ఎన్‌ఎం 13, ఆర్‌పిసి జిఆర్‌డి 9, మల్టీ జోన్ ఒకరు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై పోలీసుల ఎదుట లొంగిపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని హితవు పలికారు. ఈ రెండు జిల్లాల్లో ఈ సంవత్సరం ఇప్పటివరకు 224 మంది లొంగిపోయారని, తెలిపారు. వారిలో డిసిఎం 2, ఏరియా కమిటీ మెంబర్లు 10, పార్టీ మెంబర్లు25, మిలీషియా మెంబర్లు 74, ఆర్‌పిసి మెంబర్లు 23, డిఎకెఎంఎస్ మెంబర్లు 41 మంది, సిఎన్‌ఎం మెంబర్లు 31 మంది, కొరియర్ 1, జిఆర్‌డి 17 మంది ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి రోహిత్‌రాజు, ములుగు ఎఎస్‌పి, సిఆర్‌పిఎఫ్ కమాండెంట్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోంటే, మోదీ ఫ్లెక్సీలను చించేస్తున్నారు: బండి సంజయ్

హైదరాబాద్‌ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):సన్న బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంటే, ఇక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను చింపడం దారుణమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే నిధులను అందజేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమని చెప్పినా, ఇవి మోదీ ప్రభుత్వం అందిస్తున్న బియ్యమేనని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తే, పోలీసుల సహాయంతో వాటిని తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అదే సమయంలో ప్రధానమంత్రి ఫొటోను కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలని సూచించారు. బియ్యం విషయంలో రాష్ట్రం ప్రభుత్వం వాటా ఎంత ఉందో చెప్పాలని బండి సంజయ్ కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి నుంచి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తూనే ఉందని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ చేయడం మొదలు పెట్టారని అన్నారు.

అక్షరం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 6 ఏప్రిల్ 2025

# వాట్సప్ లో బూతు పురాణం

## కాల్ రికార్డింగ్ ఘటనలో ముగ్గురిపై కేసు

**పర్వతగిరి/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):** కాల్ రికార్డింగ్ ఘటనలో ముగ్గురిపై శనివారం పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. 'వాట్సప్ లో బూతు పురాణం' పేరిట 'జర్నలిస్ట్ వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనం మండలంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాట్లాడిన వ్యక్తితో పాటు ఆ మాటలను రికార్డ్ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి, పోలీసులు విచారణ చేపట్టినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

### కలకలం రేపిన వార్త కథనం

- గ్రామంలో ప్రతిచోట ఇదే చర్చ


వాట్సాప్ లో బూతు పురాణం
- మద్యం మత్తులో జరిగిన సంఘటన - ఓ వ్యక్తి ఇతర కుటుంబ సభ్యులపై దూషణ
- ఆ బూతు పురాణం రికార్డు చేసిన ఇరువురు వ్యక్తులు - వాట్సాప్ లో ఫార్వర్డ్ చేయగా మండలంలో హల్చల్
- జరిగిన ఘటనలో మండిపడుతున్న బాధిత కుటుంబాలు - పర్వతగిరి మండలంలో హాట్ టాపిక్ గా మారిన రికార్డుల మోత

**పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త)** వాట్సాప్ లో బూతు పురాణం 'అనే కథనం 'జర్నలిస్ట్ వార్త' దినపత్రికలో బుధవారం ప్రచురితమైంది. దీంతో గ్రామంలో ఆ వార్త కథనం కలకలం రేపింది. వార్త కథనానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ పలు గ్రామాల్లోని వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు కొడుతుంది. ఆ గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రజలు ఆసక్తిగా చదివారు. గ్రామంలో జరిగిన సంఘటన పత్రిక ప్రతినిధుల వద్దకు ఎలా వెళ్లిందని కొందరు వ్యక్తులు ఆరా తీశారు. ఘటన జరిగిన గ్రామానికి చెందిన కొందరు వార్త కథనం నిజమేనని 'జర్నలిస్టు వార్త' ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు. ఇటువంటి విషయాలను సీరియస్ గా తీసుకొని భవిష్యత్తులో ఇలాంటివి మరోమారు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'జర్నలిస్ట్ వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనం

# వైభవంగా సాధన హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## - కరస్పాండెంట్ కూరపాటి విజయలక్ష్మి మోహన్



**వరంగల్/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ కాశిబుగ్గ ప్రాంతంలోని సాధన హై స్కూల్ 24వ, వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కూరపాటి విజయలక్ష్మి మోహన్ మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు క్లాసికల్, సాంప్రదాయ వస్త్రదారణతో ప్రతిభను కనపరిచినట్లు తెలిపారు. ఈ సంవత్సరంతో తమ స్కూలు 24 వసంతాలు పూర్తి చేసుకుని 25వ, వసంతంలోకి అడుగు పెడుతుందన్నారు. ఈ సందర్భంగా తమ స్కూల్లో చేరుతున్న ప్రతి పిల్లవాడికి 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తల్లి, తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరు లేని విద్యార్థులు ఏ క్లాసులో చేరిన కూడా పదో తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పిల్లలకు ఉచిత ట్రాన్స్ పోర్ట్ ఇస్తున్నామని తెలిపారు. గత 24 సంవత్సరాలుగా వారు 10వ, తరగతి నందు 100 శాతం రిజల్ట్ సాదిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో 100 శాతం రిజల్ట్ సాధిస్తూ మీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారి స్కూల్లో చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు మంచి విద్యాభ్యాసం, సంస్కారాన్ని నేర్పడానికి తమ పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లప్పుడు కృషి చేస్తారన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పర్వతగిరి/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ, జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో హిత కారిణి సేవా సంఘం అధ్యక్షులు గటిక మల్లయ్య, అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బేట యాలాద్రి, కుడికాల శ్రీధర్ మాజీ ఎంపిటిసి, నాయకులు మాజీ వార్డ్ నెంబర్ బత్తిని దేవేందర్. ఎడెల్లి సుధాకర్ దబ్బేట అశోక్, మియాపురం శ్రీనివాస చారి, బట్టు అనిల్, గాడి పెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయము లో

# కళ్యాణ మహోత్సవం





**ధర్మసాగర్/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో నెలకొన్న శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయంలో నేడుపరివార దేవత సహిత శ్రీ ముఖ్యనాథ స్వామివారి పునఃప్రాణ ప్రతిష్ట తరువాత మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ పునర్ నిర్మాణ వ్యవస్థాపకులు శివసాని రవిచంద్ర శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ దిన దినము దాతల సహాయంతో అభివృద్ధి చెందుతున్న శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయంలో పరివార దేవత సహిత శ్రీ ముఖ్యనాథ స్వామివారి పునఃప్రాణ ప్రతిష్ట తరువాత మొట్ట మొదటి సారిగా నిర్వహించబడుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవఉత్సవ విగ్రహాల ఊరేగింపు, తలంబ్రాలు తీసుకరావడం జరుగుతోందని అనంతరం సాంస్కృతిక కారక్రమములు నిర్వహించడం జరుగుతుందని తెలిపారుముఖ్యనాథస్వామి దేవాలయ కమిటీ, ధర్మకర్తల మండలి.ముఖ్యనాథస్వామి దేవాలయ కమిటీ, ధర్మకర్తల మండలి. భక్తుల కోసం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# అన్నారంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

## - పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, ఎర్రబెల్లి స్వర్ణ




**పర్వతగిరి/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని అన్నారం గ్రామం నుంచి నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలతో అన్నారం గ్రామం నుంచి దూప తండా పెద్ద తండా, మోత్య తండా, రావూరు గ్రామం వరకు సుమారు 6 కిలో మీటర్లు మేర రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని, రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి, 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గౌడుగు వినయ్ కుమార్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్, జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కుడా చైర్మన్




హనుమకొండ/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వీరభద్ర నగర్లో జై భీమ్, జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో శనివారం కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం వీరభద్ర నగర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ గ్రామంలోని విధుల్లో పర్యటించారు. కార్యక్రమ సందేశాన్ని ప్రజలకు వివరిస్తూ, హాత్మాగాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని, మూడు సూత్రాలపై దేశం మొత్తం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని తెలిపారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కో ఆర్డినేటర్ చిట్టమపల్లి ఐలయ్య, కొలిపక సతీష్ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు ఏవీ సారూ..!

## - అన్నారంలో మహిళల నిరసన



పర్వతగిరి/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): గ్రామాల్లో వివిధ రకాల కార్యక్రమాలు, పాదయాత్రలు చేపడుతున్నారే గానీ ఏ ఒక్కరికి ఒక పథకం అందించలేదని అన్నారం గ్రామ మహిళలు మండిపడ్డారు. శనివారం గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను చేపట్టారు. దీంట్లో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరై ప్రసంగిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఉపన్యాసాలు బాగానే ఇస్తున్నారు గానీ పథకాలు మాత్రం ఇవ్వడం లేదు ఎందుకని ప్రశ్నించారు. గ్రామంలో అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రావడంలేదు, ఇందిరమ్మ ఇల్లు ఎవరికి ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేశారు. గొడవ పెరుగుతున్న క్రమంలో అక్కడే ఉన్న పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ కలగజేసుకొని మహిళలతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. దీంతో మహిళలు నిరాశగా అక్కడినుంచి వెళ్లిపోయారు.

# టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ

కరీంనగర్ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప–దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# వేసవిలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణి



**కల్లూరు/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** వేసవిలో ప్రయాణికుల కు మజ్జిగ పంపిణి చెయ్యాలనే సంకల్పంతో శనివారం కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన జోనబోయిన గోపాలరావు పుష్పలత కుమారుడు చిరంజీవి ఉపేంద్ర పుట్టినరోజు వేడుకలు సందర్భంగా . ప్రయాణికులకు ,ఆర్టీసీ సిబ్బందికి, కల్లూరు మండలం లో నూతన బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన రెండవ విడత మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి ఉపేంద్ర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ప్రయాణికులు.

# సత్తుపల్లి లో జగ్జీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు



సత్తుపల్లి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):సత్తుపల్లి మెయిన్ రోడ్ బస్ స్టాండ్ వద్ద భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కామల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడాలి



హుస్నాబాద్/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): వీణవంక మండలం భేతిగల్ లో జై భీమ్, జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం భేతిగల్ గ్రామంలో పర్యటించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన భాధ్యత ప్రతీ పౌరునిపై ఉందన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి, సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కో ఆర్డినేటర్ చిట్టమపల్లి ఐలయ్య, కొలిపక సతీష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**తల్లాడ/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** తల్లాడలో మండలం లోని తహసీల్దార్ల కార్యాలయంలో శనివారం జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ నిమ్న కులంలో పుట్టి తాను ఎదుర్కొన్న కులవివక్షతను అధిగమించి నిమ్న కులాలకు ఆత్మగౌరవం, హక్కులు కల్పించి రాజ్యాధికారం దిశగా పేదవాలకు ముందుకు రావాలని దళిత సమాజాన్ని మేలుకొలిపిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. జగ్జీవన్ రావ్ అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ

తల్లాడ మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. సమాజంలో పేద వర్గాల హక్కుల కోసం ఆత్మగౌరం కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని, మహాత్మ పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడుగా వారి ఆశయాలను దళిత కులాలకు వివరిస్తూ చట్ట సభల్లో దళిత హక్కులకు పునాది వేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ వారి పుట్టినరోజు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినాలుగా ప్రకటించి మహనీయుల ఆశయాలను కొనియాడటం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు ,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు సభా అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షుడు అద్దంకి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాగంటి శ్రీను మాదిగ, ఉపేందర్ మాదిగ, బాబు ,యాలాద్రి,చాంద్,శ్రీహరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు



**కూసుమంచి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** కూసుమంచి మండలం జీల చెరువు గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు. గోపి శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు. బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. తొలి దళిత ప్రధాని ఆయన దేశానికి ప్రజలకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని ఆయన మార్గం ఎప్పటికీ మంచి జాతీయ నాయకుడిగా పార్లమెంటు సభ్యులుగా కేంద్ర మంత్రిగా అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. జీవితంలో ఎనలేని సేవలు అందించారని ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు గొప్ప సమరయోధుడని ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తల్లాడ ఏప్రిల్/5/ జర్నలిస్ట్ వార్త:** తల్లాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు. బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. జగ్జీవన్ రావ్ రావ్ తొలి దళిత ప్రధానిగా ప్రజలకు సేవాచేసి మహా గొప్ప వ్యక్తిఅని పొగిడారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కొనియాడారు. ఆయనచూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. జాతీయ నాయకుడిగా పార్లమెంటు సభ్యులుగా కేంద్ర మంత్రిగా వర్గాల అభ్యున్నతికి కృషి చేసి జీవితంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను, బిల్లు పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, కాపా మహేష్ , కేతేపల్లి భాస్కరరావు ,గుజ్జర్లపూడి చింటూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి





**రాయపర్తి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్థానిక ఎస్సై కొంగ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి ఆ మహనీయుడికిఈ ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ రాజయ్య ,మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బందెల బాలరాజ్, ఐత సాంబయ్య, గారె బిక్షపతి ,మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, సిలువేరు సాయి గౌడ్,ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, జలగం రవి, ఉబ్బని కిషోర్, గారె నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఆగని సంక్షేమ పథకాలు

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం. -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**



**రాయపర్తి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలభై ఆరు మంది లబ్ధిదారులకు సుమారు 18 లక్షల 54 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడోద్దనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధనీ అన్నారు. వైద్య%శీ% ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజురైనా చెక్కులను అందించడం జరిగిందని,రాష్ట్ర%శీ% ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదార స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మందాటి సుదర్శన్ రెడ్డి,కుంట రమేష్,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ ఉస్మాన్,ఖాజా,ఎనగ%శీ%ధుల మురళీ,మచ్చ రమేష్,ఎండీ మహిముద్, షేక్ రఫీక్,గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూతము రారండి..


**-వాడవాడలా పెళ్లి పందిళ్లు..**
**నేడు శ్రీరామ నవమి**
**-సర్వాంగ సుందరంగా**
**ఆలయాల ముస్తాబు.**



**చెన్నారావుపేట/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం కోసం ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు వాడవాడనా పెళ్లి వేడుక నిర్వహించేందు చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోసీతారామచంద్రస్వామి , రామాలయాల్లో రాములోరి పెళ్లి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలు పెళ్లి వేడుకలకు ముస్తాబయ్యాయి. అంగరంగ వైభవంగా జరిగే వివాహ మహోత్సవం కోసం విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్నాయి. సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానానికి ఏర్పాట్లు చేయడంతో పాటు ఎండాకాలం కావడంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, చల్లను అందుబాటులో ఉంచారు. ప్రధాన ఆలయాల ఆవరణలో భక్తుల కోసం చలువ పందిళ్లు, షామియానాలు ఏర్పాటుచేసి ఆలయ కమిటీ మెంబర్స్ కళ్యాణానికి సర్వం సిద్ధం చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



హనుమకొండ/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ, జయంతిని పురస్కరించుకుని శనివారం ముల్కనూర్ జంక్షన్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రోగ్రాం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ/ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని శనివారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు వేదమంత్రోత్సవాలతో స్వామి వారి ఆశీర్వచనములు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు



ధర్మసాగర్/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసే పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో ఏప్రిల్ -5 న -1908 లో జగ్జీవన్ రామ్ జన్మించడం జరిగిందని ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి . వారి జన్మదినాన్ని భారతదేశమంతట చేరుకుంటారని అన్నారు పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్నారు అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ గారు వివక్షను ఎదుర్కొన్నారు ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం సైమన్ కమిషన్ ముందు వాదన వినిపించారు .రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించడం జరిగిందని అన్నారు1946లో జవహర్ లాలు నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన తర్వాత కమ్యూనికేషన్. రైల్వే. రవాణా. ఆహార .వ్యవసాయ .రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి . 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభ సభ్యుడుగా కొనసాగారు దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు జిల్లా నాయకులు బోర్డు శాంతినగర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు, గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చాడ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, రొండి రాజు మాజీ ఎంపిటిసి, బొడ్డు శోభా సోమయ్య మాజీ ఎంపిటిసి, కూనూర్ రాజు మాజీ సర్పంచ్, బొడ్డు ప్రదీప్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాచర్ల రవీందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , శ్రీరాముల విజయ్ బిజెపి మండల నాయకులు,జాలిగాపు దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు రమణాకర్ టి ఆర్ ఎస్ మండల నాయకులు, శంషుద్దీన్ ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు, మాచర్ల బాబు వికలాంగుల హక్కుల మండల అధ్యక్షులు,పుట్ట ప్రశాంత్, చిలుక రాజు, బొడ్డు ప్రణయ్, కొట్టే ప్రణయ్ భాస్కర్, గొల్లపెల్లి అనిల్, బొడ్డు రఘు ప్రసాద్, బొడ్డు శ్రావణ్ కుమార్, కొట్టే శంకర్, బొక్క ప్రేమ్, నక్క ప్రవీణ్, నక్క శ్రీను, రిపిక మహేష్, ఇసంపెల్లి సంజీవ, మాచర్ల శీను, మునిగాల శ్రీను, మాచర్ల బాబు, చిలుక అభిలాష్, గంగారపు ప్రదీప్ కుమార్,మాచర్ల పౌలు, మునిగాల కరియప్ప, కొట్టే సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాయపర్తి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రంజాన్ తల్లి ఎండి ఇమామ్,ఎండి రషీద్,సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక వెంకన్న, కొత్తూరు గ్రామానికి చెందిన ఆలకుంట సోమయ్య, నాల్లం రాజు, జింకురాం తండాకు చెందిన గుగులోత్ నమ్మికి, కేశపురం గ్రామానికి చెందిన బొంకురి ఎల్లమ్మ, దుస్సరి నర్సయ్య, చిలుముల నర్సయ్య, బొమ్మెర వెంకమ్మ,మండల కేంద్రానికి చెందిన ఎనగందుల యాదమ్మ, గారే వెంకన్న భార్య యమున ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా శనివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఒక్కొక కుటుంబానికి 50 కేజీల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ లను అందజేశారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన బండారి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని



పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజీ



సర్పంచ్ లు గారే నర్సయ్య,కంధీకట్ల స్వామి,నల మాస సారయ్య, కర్ర రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఐత రా%శీ%చందర్,చందు రామ్, చిలుముల యాకయ్య, రాజబాబు,పున్నమయ్య, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సందీ దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్,సంతోష్ గౌడ్,గబ్బుట యాకయ్య, చిలువేరు సాయి గౌడ్, కోల సంపత్,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,పీరని రవి, పిరని రాజు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల





సత్తుపల్లి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త): కిష్టారం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయం 60వ వార్షికోత్స సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిష్టారం గ్రామపంచాయతీలో రేపు శ్రీరామనవ పండగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూజ కార్యక్రమం లో పాల్గొని ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల నాయకులు, కిష్టారం గ్రామం ప్రజలు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బాబుజగ్జీవన్ రామ్

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ విచ్చేసి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నగారు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. స్వతంత్ర సమరయోధునిక, సంఘసంస్కర్తలు తన పరిపాలన దక్షతతో అఖండ భారతానికి విశేష సేవలు అందించాలని కొనియాడారు. ఆయన ఆశ సాధన కోసం కృషి



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,బందెల బాలరాజు రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్, విగ్రహ కమిటీ నిర్వాహకులు ఐత



రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో ఆర్టీసీ బస్ బ్రేక్ డౌన్

# ప్రయాణికులు ఇబ్బందులు





**సత్తుపల్లి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి మండలం కంగారం గ్రామంలోశనివారం ఏపీఎస్ఆర్టీసీ బస్సు బ్రేక్డౌన్ కావడంతో ఎండాకాలం అవ్వడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భీమవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సుమారు 50 మంది ప్రయాణికులతో భద్రాచలం కి ఉదయం



బయలుదేరింది. గంగారం గ్రామానికి చేరుకోగానే బస్సు మోరాయించడంతో రోడ్డుపై నిలిచిపోయింది, దీంతో ప్రయాణికులు ఎండ వేడిమి కి అల్లాడిపోయారు. వేరే బస్సు వచ్చేంతవరకు వేసి ఉండి ఆ వచ్చిన బస్సులో బయలుదేరి వెళ్లారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు త్రాగునీళ్ళ కష్టాలు

## - ధర్మ నగర్ ప్రజల ఆవేదన అధికారులకు పట్టదా

**కమలాపూర్/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు త్రాగునీళ్ళ కష్టాలు తీరడం లేదని శనివారం ధర్మ నగర్ ప్రజల ఆవేదన అధికారులకు పట్టదా అంటూ నిరసన వ్యక్తిత్వం చేశారు. కమలాపూర్ మండల పరిధిలోని పంగిడిపల్లి గ్రామం ధర్మ నగర్ ప్రజల గోస పట్టించుకునే నాధుడే లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగడానికి నీళ్లు లేక నెల రోజులు అవుతున్నా కూడా అటువైపు చూసిన అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని లేరని త్రాగడానికి నీళ్లను వాగుల్లో నుండి బాగుల దగ్గర నుండి కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొచ్చుకునే పరిస్థితి వచ్చిందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రజాప్రతినిధులను మా గ్రామ సమస్య




పట్టించుకోండని అడిగితే మీరు మాకు బానిసలు లాగా ఉండాలి తప్ప మాకు వీలైతే నే మీ గ్రామాన్ని పట్టించుకుంటామని లేకపోతే మీరు అలాగే ఉండాలని చాలా హీనంగా మాట్లాడుతున్నారని ధర్మ నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తిత్వం చేశారు. ధర్మదానికి నగర్ లోని వాటర్ ట్యాంక్ నుండి పంగిడిపల్లి గ్రామానికి నీళ్లు వెళు తున్నాయి గానీ ఇక్కడే ఉన్న ధర్మానగర్ కి కనీసం ఒక పది నిమిషాలు కూడా నీళ్లు ఇవ్వడం లేదని చిన్నచిన్న పిల్లలు నీళ్లు లేక అల్లాడిపోతున్నారని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శికి కారో బార్ కి పంపు డ్రైవర్ కి చెప్పినా కూడా మీకు నీళ్లు ఇవ్వం ఏం చేసుకుంటారో చేసుకో అని బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. మండల అధికారులు ధర్మ నగర్ ప్రజలకి త్రాగడానికి నీళ్లు అందించే విధంగా తక్షణమే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ధర్మనగర్ ప్రజలు మండల అధికారులను వేడుకుంటున్నారు. అలాగే ప్రజాపాలనలో ప్రజల కష్టాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని మా ధర్మ నగర్ కి శాశ్వత పరిష్కారం చూపించాలని ధర్మానగర్ ప్రజలు కోరుతున్నారు.

# సత్తుపల్లి లో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ 5 ఎంవిఏ ప్రారంభం







సత్తుపల్లి/ఏప్రిల్5(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లిలో నిరంతరం విద్యుత్ అందించేందుకు శనివారం సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఐపిడిఎస్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ 5 ఎంవిఏ ను ట్రాన్స్ కో డి ఈ ఈ ఎల్ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తినప్పుడు ఇక్కడి నుంచి సప్లై ఇవ్వచ్చునని నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరీశ్‌రావుకు అగ్రస్థానం



**ఎంఎల్ఎల పనితీరుపై పీపుల్స్‌పల్స్, సౌత్, వెస్ట్ వెబ్‌సైట్ సంస్థల సంయుక్త**

**సర్వేలో వెల్లడి టాప్10లో ఐదుగురు బిఆర్ఎస్‌కు చెందిన**

**ఎంఎల్ఎలే కెసిఆర్‌కు రెండో ర్యాంక్ మంత్రి శ్రీధర్‌బాబుకు**

**మూడో ర్యాంక్ తొమ్మిదవ ర్యాంక్‌లో ఉత్తమ్‌కుమార్**

హైదరాబాద్ ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
: రా ష్ట్రం లో 15 నెలల ఎంఎల్ఎల పనితీరుపై పీ పుల్స్ పల్స్–, సౌత్ ఫస్ట్ వెబ్‌సైట్ సంస్థలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన కొడంగల్ మినహా అన్ని ని యోజకవర్గాల్లో ఎంఎల్ఎల పనితీరుపై సర్వే నిర్వహించారు. సర్వే ప్రకారం 24 ఎంఎల్ఎల పనితీరు బాగుందని, 36 మంది ఎంఎల్ఎల పనితీరు బాగోలేద ని, 58 మంది ఎంఎల్ఎల పనితీరు ప ర్వాలేదని వెల్లడైంది. ఈ సర్వేలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సిద్దిపేట శాసనభ్యు లు, మాజీ మంత్రి టి.హరీష్‌రావు మొ దటి స్థానంలో నిలువగా,అదే పార్టీకి చెందిన సంగారెడ్డి ఎంఎల్ఏ చింతా ప్రభాకర్ చివరి స్థానంలో నిలిచారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో ఏడుగురు పనితీరు బాగుందని, 20 మంది ఎంఎల్ఎల పనితీరు బాగోలేదని, 37 మంది ఎంఎల్ఎల పనితీరు పర్వాలేదని సర్వేలో వెల్లడైంది. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంఎల్ఎలలో 12 మంది ఎంఎల్ఎల పనితీరు బాగుందని, 13 మంది ఎంఎల్ఎల పనితీరు బాగోలేదని, 13 మంది ఎంఎల్ఎల పనితీరు పర్వాలేదని తేలింది. అలాగే బిజెపి పార్టీకి సంబంధించి ముగ్గురు ఎంఎల్ఎల పనితీరు బాగుందని, ఒక ఎంఎల్ఏ పనితీరు బాగోలేదని, నలుగురు ఎంఎల్ఎల పనితీరు పర్వాలేదని వెల్లడైంది. అదేవిధంగా ఎంఐఎం ఎంఎల్ఎలలో ఇద్దరు ఎంఎల్ఎల పనితీరు బాగుందని, ఇద్దరు ఎంఎల్ఎల పనితీరు బాగోలేదని, ముగ్గురు ఎంఎల్ఎల పనితీరు పర్వాలేదని తేలింది. సిపిఐకి చెందిన ఒకే ఒక ఎంఎల్ఏ పనితీరు పర్వాలేదని సర్వేలో వెల్లడైంది.


రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది టాప్ ఎంఎల్ఎలలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సిద్దిపేట ఎంఎల్ఏ హరీష్‌రావు ప్రథమ స్థానంలో, బిజెపికి చెందిన కామారెడ్డి ఎంఎల్ఏ వెంకటరమణ రెడ్డి 10 స్థానంలో నిలిచారు. టాప్ టెన్ ఎంఎల్ఎలలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కెసిఆర్ 2వ స్థానంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ 7వ స్థానంలో ఉన్నారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి 5వ స్థానంలో, జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి 6వ స్థానంలో నిలిచారు. టాప్ టెన్ ఎంఎల్ఎలలో ఐదుగురు బిఆర్ఎస్‌కు చెందిన వారుకాగా, ఇద్దరు అధికార కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎలు, ఇద్దరు బిజెపి, ఒకరు ఎంఐఎం పార్టీకి చెందిన ఎంఎల్ఎలు ఉన్నారు. టాప్ 10లో అధికార కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని ఎంఎల్ఏ, మంత్రి శ్రీధర్ బాబు 3వ స్థానంలో ఉండగా, హుజుర్‌నగర్ ఎంఎల్ఏ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 9వ స్థానంలో నిలిచారు. బిజెపికి చెందిన ఆదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్ 8వ స్థానంలో, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ చంద్రాయణ గుట్ట ఎంఎల్ఏ అక్బరుద్దీన్ ఓవైసీ 4వ స్థానంలో ఉన్నారు.

బిసి ఎంఎల్ఎల్లో టాప్ 3లో మంత్రి పొన్నం ప్రభాకర్
బిసి సామాజికవర్గానికి సంబంధించి టాప్ 10 ఎంఎల్ఎలలో బిజెపికి చెందిన ఆదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్ మొదటి స్థానంలో నిలిచారు. అదే పార్టీకి చెందిన గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ 2వ స్థానంలో, బిసి శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎంఎల్ఏ పొన్నం ప్రభాకర్ 3వ స్థానంలో ఉన్నారు.అలాగే ఎస్‌సి సామాజిక వర్గానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి, మధిర ఎంఎల్ఏ మల్లు బట్టి విక్రమార్క మొదటి స్థానంలో నిలిచారు. చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం 2వ స్థానంలో, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 3వ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఎస్‌టి సామాజిక వర్గానికి సంబంధించి మంత్రి, ములుగు ఎంఎల్ఏ సీతక్క మొదటి స్థానంలో నిలువగా, ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య 2వ స్థానంలో, పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు 3వ స్థానంలో ఉన్నారు. మహిళా ఎంఎల్ఎల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహేశ్వరం ఎంఎల్ఏ, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మొదటి స్థానంలో నిలువగా, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ములుగు ఎంఎల్ఏ, మంత్రి సీతక్క రెండో స్థానంలో, బిఆర్ఎస్ నర్సాపూర్ ఎంఎల్ఏ సునీతా లక్ష్మారెడ్డి 3వ స్థానంలో నిలిచారు.

# క్రికెట్ ఆడుతూ కూప్పకూలిన విద్యార్థి

## మేడ్చల్ సీఎంఆర్ కాలేజ్‌లో ఘటన

ఖమ్మం,ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
"హార్ట్ ఎటాక్" ఒకప్పుడు వయస్సు మళ్లిన వారికే ఎక్కువగా వచ్చేది..కానీ ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా..పిల్లల నుంచి పెద్దల వరకు హార్ట్ ఎటాక్ కారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలా హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. జిమ్‌లో వర్కౌట్ చేస్తూ పడిపోవడం, పెళ్లి భరత్‌లో డ్యాన్సులు చేస్తూ గుండెపోటుతో ప్రాణాలు వదలడం వంటి ఘటనలు మనం చాలానే చూస్తున్నాం. అప్పటి వరకు అందరితో సరదాగా నవ్వుతూ గడిపిన వారు క్షణాల్లో నేల కూలి ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ కాలేజ్‌లో చోటుచేసుకుంది. సీఎంఆర్ కాలేజ్‌లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ



స్టూడెంట్ క్రికెట్ ఆడుతూ గుండె పోటుతో గ్రౌండ్‌లోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఖమ్మం జిల్లాకు చెందిన వినయ్.. మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే క్రికెట్ ఆడుదామని స్నేహితులతో కలిసి కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లారు. అందరూ కలిసి సంతోషంగా క్రికెట్ ఆడుతూ ఉన్నారు. అయితే గ్రౌండ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వినయ్.. ఒక్కసారిగా ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయాడు. వెంటనే గ్రౌండ్‌లో ఉన్న స్నేహితులంతా వినయ్ దగ్గరకు వచ్చారు. వినయ్‌కు సీపీఆర్ చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో.. వినయ్‌ను సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వినయ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. అప్పటిదాకా సరదాగా తమతో క్రికెట్ ఆడిన ఫ్రెండ్ కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు. క్రికెట్ ఆడుదామని వచ్చి..స్నేహితుడి చావు చూడాల్సి వచ్చిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.

జర్నలిస్ట్ వార్త

ఆదివారం 6 ఏప్రిల్ 2025

# మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు.

## నేడు శ్రీరామనవమి



ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చందప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు,



నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చందప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి.. మాజీ ఎంపీపై కేసు నమోదు

**పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి**

**ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేసిన క్రిస్టియన్ సంఘాలు**

**ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఈ క్రమంలో పాస్టర్ మృతిపై మాజీ ఎంపీ హర్ష కుమార్ సంచలన ఆరోపణలు**



అమరావతి,ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, క్రిస్టియన్ సంఘాలు ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేశాయి. ఎవరో ప్రవీణ్‌ను చంపేసి ఉంటారని, నిందితులను పోలీసులు పట్టుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై స్పందించిన సీఎం చంద్రబాబు సమగ్ర విచారణ జరిపి, నిజనిజాలు తేల్చాలని పోలీసులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ క్రమంలో మాజీ ఎంపీ హర్ష కుమార్... పాస్టర్ ప్రవీణ్ మృతిపై సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను ఎక్కడో చంపేసి, రోడ్డు పక్కన విసిరేయడం ద్వారా రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్నారు. పోలీసులు ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

మాజీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించిన పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలతో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, హర్ష కుమార్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. పైగా మరోసారి అవే వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

దాంతో పోలీసులు ఇవాళ ఆయనపై కేసు నమోదు చేశారు. పాస్టర్ మృతి కేసులో తప్పుడు ఆరోపణలు చేశారంటూ మాజీ ఎంపీపై బీఎన్ఎస్ సెక్షన్ 196, 197 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసులపై హర్ష కుమార్ స్పందిస్తూ, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు.

# బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన అన్నామలై

### తమిళనాడులో చాలామంది సమర్థులున్నారని వ్యాఖ్య



చెన్నై,ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్థులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు. ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

# చదువు మాత్రమే జీవితాలను మార్చుతుంది

**: సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ జిల్లాలో చంద్రబాబు పర్యటన**

**ముప్పాళ్ల గ్రామంలో బాలికల హాస్టల్ సందర్శన**

**విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నానన్న చంద్రబాబు**









నందిగామ ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముప్పాళ్ల గ్రామంలోని బాలికల హాస్టల్ ను కూడా సందర్శించారు. తన పర్యటన గురించి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు.

"ముప్పాళ్ల గ్రామంలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, అక్కడి పాఠశాలను సందర్శించాను. విద్యాభ్యాసానికి అనుకూలమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అక్కడ కల్పించిన అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నాను. హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడి వారి ఆలోచనలు, అవసరాలు తెలుసుకున్నాను. విద్యార్థినులతో సంభాషణ ఎంతో ఉత్సాహంగా సాగింది. భవిష్యత్తు పట్ల వారి ఆలోచన చూసి నాకు ఎంతో ముచ్చటేసింది. హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించాను. సరుకుల నాణ్యతను పరిశీలించాను. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా.... ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నాను. వారు చెప్పిన సమాధానాలు సంతృప్తిని కలిగించాయి. బాగా చదువుకోవాలని, చదువు మాత్రమే జీవితాలను మార్చుతుందని వారికి చెప్పాను. వారికి నా ఆశీస్సులు అందించాను" అని చంద్రబాబు వివరించారు.

# నూతన మైనింగ్ పాలసీతో సమస్యలకు చెక్

### : ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర


అమరావతి, ఏప్రిల్ 5(జర్నలిస్ట్ వార్త):
ఆంధ్రప్రదేశ్‌లో నూతన మైనింగ్ పాలసీతో సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గొల్లపల్లిలో బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్జ్ నుంచి భవన సామాగ్రి తయారీ యూనిట్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో 1,500 పైగా మైనింగ్ సంస్థలు ఉన్నాయన్నారు. ఒంగోలు సెజ్‌లో వందకు పైగా ప్లాంట్లు వస్తున్నాయని చెప్పారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

రాష్ట్రం నుంచి వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మైనింగ్ రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. మైనింగ్ రంగం ద్వారా ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.



# పంత్‌కు రూ. 12 లక్షల జరిమానా

## దిగ్వేష్ మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత



లఖ్‌నవూ: ముంబైతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. లఖ్‌నవూ బౌలర్లు నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సిన దానికంటే ఓ ఓవర్ వెనుకబడ్డారు. దీంతో ఆఖరి ఓవర్‌లో రింగ్ వెలుపల ఓ ఫీల్డర్‌ను తగ్గించాల్సి వచ్చింది. ఇదే తొలి తప్పిదం కావడంతో సారథి పంత్‌కు రూ. 12 లక్షలు జరిమానా విధించినట్టు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, లఖ్‌నవూ స్పిన్నర్ దిగ్వేష్ రాఠీ రెండోసారి ఐపీఎల్ క్రమశిక్షణ కోడ్‌ను ఉల్లంఘించడంతో అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించారు. నమన్ ?ధిర్ అవుటైన తర్వాత కూడా అతడు మరోసారి నోట్‌బుక్ సెలబ్రేషన్స్ చేసుకొన్నాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఫీజులో సగం కోతతోపాటు రెండు డీమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో చేరాయి.





# హ్యాట్రిక్ విజయాల్లో ఢిల్లీ..

# ఓటముల్లో చెన్నై



చెన్నై: ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగిస్తూ ఈ ఐపీఎల్‌లో హ్యాట్రిక్ విజయం అందుకుంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ ఓటములలో హ్యాట్రిక్ కొట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో క్యాపిటల్స్ 25 పరుగులతో చెన్నైని ఓడించింది. తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 183/6 స్కోరు చేసింది. కేఎల్ రాహుల్ (51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సలతో 77) సొగసైన హాఫ్ సెంచరీ చేశాడు. అభిషేక్ పోరెల్ (20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 33) సత్తా చాటాడు. స్టబ్స్ (24), కెప్టెన్ అక్షర్ పేటల్ (21) ఫర్వాలేదనిపించారు. ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 158/5కే పరిమితమైంది. విజయ్ శంకర్ (54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సర్‌తో 69 నాటౌట్), ధోనీ (26 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 30 నాటౌట్) మాత్రమే రాణించారు. విప్రాజ్ 2 వికెట్లు తీశాడు. కేఎల్ రాహుల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

మారని సీఎసకే బ్యాటింగ్: మరోసారి చెన్నై బ్యాటర్లు విఫలమయ్యారు. ఓపెనర్ రచిన్ (3)తోపాటు జట్టులోకి వచ్చిన కాన్వే (13), కెప్టెన్ రుతురాజ్ (5) విఫలం కావడంతో పవర్ ప్లేలో 46/3తో నిలిచిన సీఎస్‌కే ఆపై ఏ దశలోనూ పోటీలోకి రాలేకపోయింది. శివమ్ దూబే (18), జడేజా (2) నిరాశపరిచారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందొచ్చిన ధోనీ, విజయ్ శంకర్ ఆరో వికెట్‌కు అభేద్యంగా 84 పరుగులు చేయడం ఓటమిలో చెన్నై జట్టుకు ఒకింత ఊరట.

కేఎల్ క్లాస్ ఇన్నింగ్స్: టాస్ గెలిచిన ఢిల్లీ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా..కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. రెండు అర్ధ శతక భాగస్వామ్యాలతో జట్టు ఇన్నింగ్స్‌కు వెన్నుముకలా నిలిచాడు. అభిషేక్ పోరెల్‌తో కలిసి రెండో వికెట్‌కు 54 పరుగులు, సమీర్ రిజ్వీ (20)తో కలిసి నాలుగో వికెట్‌కు 56 రన్స్ జోడించాడు.

# పంజాబ్‌కు ఝలక్



రాజస్థాన్ ఘన విజయం

జైస్వాల్ హాఫ్ సెంచరీ

కట్టడి చేసిన బౌలర్లు



చండీగఢ్: ఐపీఎల్‌లో జోరు మీదున్న పంజాబ్ కింగ్స్‌కు గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 67) సీజన్‌లో తొలిసారి మెరవగా.. పేసర్ ఆర్చర్ (3/25) పదునైన బౌలింగ్‌తో దెబ్బతీశాడు. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రాజస్థాన్‌కిది రెండో గెలుపు కాగా.. పంజాబ్‌కు మూడు మ్యాచ్‌ల్లో తొలి ఓటమి. ముందు గా రాజస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 43 నాటౌట్), సంజూ శాంసన్ (26 బంతుల్లో 6 ఫోర్లతో 38) రాణించారు. ఫెర్గూసన్ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 రన్స్ చేసి ఓడింది. నేహల్ వధేరా (41 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 62), మ్యాక్స్‌వెల్ (21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 30) ఆకట్టుకున్నారు. సందీప్, తీక్షణలకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఆర్చర్ నిలిచాడు.

తొలి ఓవర్‌లోనే షాక్: భారీ ఛేదనలో పంజాబ్ బ్యాటర్ నేహల్ వధేరా మాత్రమే పోరాడాడు. మ్యాక్స్‌వెల్ కాస్త సహకరించినా మిగతా వారంతా తీవ్రంగా నిరాశపరిచారు. పేసర్ ఆర్చర్ బుల్లెట్‌లాంటి బంతులతో తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ (0), కెప్టెన్ శ్రేయాస్ (10)లను బౌల్డ్ చేశాడు. కాసేపటికే స్టొయినిస్ (1)ను సందీప్ రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేయడంతో పంజాబ్ 26/3 స్కోరుతో కష్టాల్లో పడింది. అటు బంతికో పరుగు చొప్పున సాధించిన మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (17) ఏడో ఓవర్‌లో వెనుదిరగగా.. నేహల్, మ్యాక్స్‌వెల్ జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే మధ్య ఓవర్లలో రాయల్స్ బౌలర్లు కట్టడి చేశారు. పదో ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ 6,4, నేహల్ 6తో 19 రన్స్ వచ్చాయి. ఈ జోడీ అడపాదడపా బౌండరీలు సాధించడంతో పంజాబ్ విజయంపై ఆశలు పెట్టుకుంది. 33 బంతుల్లో ఓ సిక్సర్‌తో నేహల్ హాఫ్ సెంచరీ కూడా పూర్తి చేశాడు. కానీ వరుస ఓవర్లలో మ్యాక్స్‌వెల్‌ను తీక్షణ.. నేహల్‌ను హసరంగ అవుట్ చేశారు. వీరి మధ్య ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. అప్పటికి చివరి 4 ఓవర్లలో 70 రన్స్ కావాల్సి ఉండడంతో పంజాబ్‌కు పరాజయం తప్పలేదు.

జైస్వాల్ అదుర్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో టాపార్డర్ అదరగొట్టింది. అలాగే రియాన్ పరాగ్ డెత్ ఓవర్లలో వేగం కనబర్చడంతో జట్టు స్కోరు 200 దాటింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ఈసారి స్థాయికి తగ్గట్టుగా ఆడాడు. మరో ఓపెనర్ శాంసన్ సైతం రాణించడంతో ఆరంభంలో పంజాబ్ బౌలర్లు ఇబ్బందిపడ్డారు. నాలుగో ఓవర్‌లో జైస్వాల్ రెండు సిక్సర్లతో 19 రన్స్ సమకూరాయి. అలాగే ఈ సీజన్‌లో వికెట్ కోల్పోకుండా రాజస్థాన్ పవర్‌ప్లేలో 53 పరుగులతో నిలిచింది. చక్కగా కుదురుకున్న శాంసన్‌ను 11వ ఓవర్‌లో ఫెర్గూసన్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక చాహల్ ఓవర్‌లో జైస్వాల్ 4,6తో 40 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు.

ఆ తర్వాత 13వ ఓవర్‌లో జైస్వాల్ 6,4, పరాగ్ 4తో 17 రన్స్ వచ్చాయి. కానీ వరుస ఓవర్లలో రాజస్థాన్.. జైస్వాల్, నితీశ్ రాణా (12) వికెట్లను కోల్పోయింది. ఇక చివరి ఐదు ఓవర్లలో వేగం పెంచిన పరాగ్‌కు హెట్‌మయెర్ (20) జత కలిశాడు. అర్ష్‌దీప్ ఓవర్‌లో రెండు వరుస ఫోర్లు సాధించిన పరాగ్.. జాన్సెన్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో చెలరేగాడు. అయితే అదే ఓవర్‌లో అతడిచ్చిన క్యాచ్‌ను జాన్సెన్ అందుకోలేకపోయాడు. 19వ ఓవర్‌లో హెట్‌మయెర్ అవుటైనా.. చివరి ఓవర్‌లో పరాగ్ 6. జురెల్ (13 నాటౌట్) 6,4 కారణంగా 19 రన్స్ రావడంతో రాజస్థాన్ భారీ స్కోరందుకుంది.




# ఫైనల్లో జమ్వాల్

## బాక్సింగ్ వరల్డ్ కప్

న్యూఢిల్లీ: బ్రెజిల్‌లో జరుగుతున్న బాక్సింగ్ వరల్డ్‌కపలో భారత యువ బాక్సర్ అభినాష్ జమ్వాల్ ఫైనల్‌కు చేరుకొని కనీసం రజతం ఖాయం చేశాడు. పురుషుల 65 కిలోల సెమీసలో జమ్వాల్ 5-0తో గియాన్‌లుగి మలంగ (ఇటలీ)ను మట్టికరిపించాడు. ఫైనల్లో యూరీ రీస్ (బ్రెజిల్)తో అభినాష్ తలపడనున్నాడు. కాగా, 55 కిలోల సెమీసలో మనీష్ రాథోడ్ 0-5తో నూర్‌సుల్తాన్ అంటెన్‌బెక్ (కజకిస్థాన్) చేతిలో ఓడాడు.

# కౌర్‌కు స్వర్ణం.. ఇషాకు రజతం

## షూటింగ్ ప్రపంచ కప్




బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా): భారత యువ షూటర్ స్విఫ్ట్ కౌర్, తెలంగాణ స్టార్ ఇషా సింగ్ ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కపలో పతకాలతో సత్తా చాటారు. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో స్విఫ్ట్ కౌర్ స్వర్ణ పతకం కొల్లగొట్టింది. ఫైనల్లో కౌర్ ఫస్ట్ నీలింగ్ పొజిషన్‌లో అనిటా మ్యాన్‌గోల్డ్ (జర్మనీ) కంటే 7.2 పాయింట్లు వెనుకంజలో నిలిచినా.. ఆఖర్లో అదిరే ప్రదర్శన చేసింది. కౌర్ మొత్తం 458.6 పాయింట్లతో టాప్‌లో నిలిచింది. మ్యాన్‌గోల్డ్ రజతం, అరీనా అల్టుకొవా (కజకిస్థాన్) కాంస్యం దక్కించుకొన్నారు. ఇక, మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఇషా రజతం సాధించింది. ఫైనల్స్‌లో ఇషా 35 పాయింట్లతో రెండోస్థానంలో నిలవగా.. చైనా షూటర్లు యూజీ సన్ (38), సిజువాన్ ఫెంగ్ (30) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలను అందుకున్నారు.

# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిననేషనల్ క్రష్



అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# ఎన్టీఆర్ అంటేనే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.






# చెన్నై బ్యూటీ నాట్ ఇంట్రెస్టెడ్..!

రెండు దశాబ్దాల కెరీర్ లో తన సినిమాలతో అదరగొట్టిన చెన్నై చిన్నది త్రిష ఇప్పటికీ తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా కోలీవుడ్ లో త్రిష ఇప్పటికీ స్టార్ మేనియా కొనసాగిస్తుంది. మధ్యలో కెరీర్ కాస్త డ్రాప్ అయినా కూడా మళ్లీ ఊపందుకుంది. ఐతే త్రిషకు తెలుగులో కూడా క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక్కడ కూడా స్టార్స్ తో అమ్మడు నటించింది. దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితో జత కట్టిన త్రిష కొన్నాళ్ల పాటు తెలుగు సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం అమ్మడు మళ్లీ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న విశ్వంభర సినిమాతో వస్తుంది. ఈ సినిమాలో త్రిష లుక్స్ ఇంకా ఆమె పాత్ర ఇంప్రెస్ చేస్తుందని తెలుస్తుంది. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ త్రిష తెలుగులో చేస్తున్న సినిమా కాబట్టి విశ్వంభర మీద మంచి బజ్ ఏర్పడింది. ఐతే తెలుగులో చాలా కాలం తర్వాత సినిమా చేస్తున్న త్రిషకు ఇక్కడ వరుస ఆఫర్లు వస్తున్నాయట. త్రిషకు ఈమధ్యనే ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ వచ్చిందట. ఐతే ఆ ఆఫర్ ని మాత్రం త్రిష కాదనేసిందని తెలుస్తుంది. కారణాలు ఏంటన్నది తెలియదు కానీ త్రిష ఆ బిగ్ ఆఫర్ ని రిజెక్ట్ చేసిందట. ఐతే డేట్స్ క్లాష్ వల్లే త్రిష తెలుగు సినిమా ఆఫర్ కాదన్నది అని అంటున్నా దానికి రీజన్స్ వేరే ఉన్నాయని అంటున్నారు. తమిళ్ లో ఇప్పటికీ తన స్టార్ మేనియా కొనసాగిస్తున్న త్రిష తెలుగు నుంచి తక్కువ అవకాశాలే వస్తున్నాయి. విశ్వంభర పూర్తి కాగానే త్రిషకు ఇక్కడ నుంచి కూడా క్రేజీ ఆఫర్స్ వచ్చేలా ఉన్నాయి. ఐతే ఇదివరకులా టాలీవుడ్ సినిమాల మీద త్రిష అంత ఆసక్తి చూపించట్లేదని టాక్. కమర్షియల్ సినిమాలు కాకుండా తన సీనియారిటీకి తగినట్టుగా కాస్త కథా బలం ఉన్న సినిమాలు ఇంకా కుదిరితే ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని చూస్తుంది త్రిష. అందుకే టాలీవుడ్ నుంచి వస్తున్న సినిమా అవకాశాలను కాదంటుందని తెలుస్తుంది. త్రిషని వరుస తెలుగు సినిమాల్లో చూడాలని ఇక్కడ ఫ్యాన్స్ ఆశిస్తున్నా అమ్మడు మాత్రం నో ఛాన్స్ అనేస్తుంది. మరి విశ్వంభర తర్వాత త్రిషని మెప్పించే కథ ఏది అవుతుంది అన్నది చూడాలి.

# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి



గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# సీఎం రేవంత్ రెడ్డికి బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం రిక్వెస్ట్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) సమీపంలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను నిలిపివేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్ అందిస్తున్న 400 ఎకరాల అడవిలో ఎన్నో వన్యప్రాణులు ఉన్నాయని, వేలాది చెట్లను కొట్టి వాటికి గూడు లేకుండా చేయొద్దని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా జాన్ అబ్రహం అభ్యర్థించారు. "గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, నగరానికి ఆక్సిజన్ ఆకుపచ్చని అటవీ, దశాబ్దాలుగా అనేక రకాల రక్షిత వన్యప్రాణులకు నివాసంగా పనిచేస్తున్న కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల చెట్లు/అడవులను నరికివేసే ప్రణాళికను రద్దు చేయాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. చెట్లను నరికివేయడం వల్ల వన్యప్రాణులకు ఇల్లు లేకుండా పోతుంది. మనిషి-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రమవుతుంది. దయచేసి దీన్ని ఆపండి" అని నటుడు ఎక్స్‌లో చేతులు జోడించి ఎమోజితో పోస్ట్ చేశారు. ఇక ఇప్పటికే ఈ వివాదంపై పలువురు టాలీవుడ్ నటీనటులు కూడా స్పందించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తుది ఆదేశాలు జారీ చేసే వరకు ఈ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం ఏమిటని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో ఏకైక సినీదిగ్గజం

ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో బాలీవుడ్ నిర్మాత, మీడియా దిగ్గజం రోనీ స్క్రూవాలా ఫోర్బ్స్ 2025 బిలియనీర్స్ జాబితాలో చోటు సంపాదించారు. బాలీవుడ్ నుంచి ఈ ఘనత సాధించిన మొదటి ప్రముఖుడు ఆయన. 1.5 బిలియన్ల డాలర్ల నికర ఆస్తులతో రోనీ స్క్రూవాలా... భారతీయ వినోద పరిశ్రమ నుంచి బిలియనీర్ క్లబ్ లో చేరిన ఏకైక సినీనిర్మాతగా, వ్యవస్థాపకుడిగా చరిత్ర సృష్టించారు. ముగ్గురు దిగ్గజాలైన ఖాన్‌ల త్రయం నికర ఆస్తులన్నిటినీ రోనీ అధిగమించాడు. షారుఖ్ ఖాన్ నికర ఆస్తి 770 మిలియన్ డాలర్లు, సల్మాన్ ఖాన్ నికర ఆస్తి 390 మిలియన్ డాలర్లు.. ఆమిర్ ఖాన్ నికర ఆస్తి 220 మిలియన్ డాలర్లు కలుపుకున్నా..ఈ మొత్తం సంపద 1.38 బిలియన్ డాలర్లు మాత్రమే. అంతకుమించి రోనీ స్క్రూవాలా కూడగట్టారు. సినిమాలు, ఎంటర్ టైన్ మెంట్ సహా విభిన్న వ్యవస్థాపక రంగంలో రాణిస్తే ఎలాంటి ఫలితం సాధించగలరో రోనీ ఎదుగుదల చెబుతోంది. ఒక రకంగా వినోద రంగంలో భారీ ఎదుగుదలకు ఆస్కారం ఉందనే అంశాన్ని ఇది గుర్తు చేస్తోంది. ఇప్పటికే బాలీవుడ్ టాలీవుడ్ కోలీవుడ్ లో వందల కోట్ల ఆస్తులు ఉన్న స్థితిమంతులు ఉన్నారు. వీరంతా వ్యవస్థాపక- వినోద రంగాల్లో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నందున మునుముందు ఇండియాలో బిలియనీర్లు ఇంకా పెరిగే అవకాశం ఉంది.

